# India Australia Circular Economy Hackathon (I-ACE)

February 19, 2021

# భారత్ ఆస్ట్రేలియా సర్క్యులర్ ఎకానమీ హ్యాకథాన్ (ఐ-ఏసీఈ)

ఫిబ్రవరి 19, 2021

భారత్ ఆస్ట్రేలియా సర్క్యులర్ ఎకానమీ హ్యాకథాన్ (ఐ-ఏసీఈ)లో పాల్గొన్న వారిని 19 ఫిబ్రవరి 2021న జరిగిన వర్చువల్ బహుమతి ప్రదానోత్సవంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి, ఎంపీ గౌరవనీయ స్కాట్ మోరిసన్‌లు సత్కరించారు. ఆస్ట్రేలియా పరిశ్రమలు, శాస్త్ర మరియు సాంకేతిక శాఖ మంత్రి, ఎంపీ గౌరవనీయ కరేన్ ఆండ్రూస్, అలాగే భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్ర సాంకేతిక సలహాదారు ప్రొఫెసర్ కె. విజయ రాఘవన్ కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడారు.

భారత్ ఆస్ట్రేలియా సర్క్యులర్ ఎకానమీ హ్యాకథాన్ (ఐ-ఏసీఈ) ఆలోచన అనేది 4 జూన్ 2020న భారత్, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రుల మధ్య జరిగిన భారత్-ఆస్ట్రేలియా వర్చువల్ లీడర్స్ సదస్సు సందర్భంగా మొగ్గతొడిగింది.

భారత్ తరఫున అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్ మరియు ఆస్ట్రేలియాకు చెందిన కామన్వెల్త్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (సీఎస్ఐఆర్ఓ) సంయుక్తంగా ఈ ఐ-ఏసీఈ హ్యాకథాన్‌ను నిర్వహించాయి. ఆహార వ్యవస్థ వేల్యూ చైన్ వ్యాప్తంగా సర్క్యులర్ ఎకానమీ అభివృద్ధి కోసం వినూత్న పరిష్కారాలను అందించడానికి ఇరు దేశాలకు చెందిన విద్యార్థులు మరియు స్టార్టప్‌లు/ఎంఎస్ఎంఈలకు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా దీన్ని ఏర్పాటు చేశాయి. ఐ-ఏసీఈ హ్యాకథాన్‌లో ఈ నాలుగు థీమ్‌లను ఉద్దేశించారు:

**ప్యాకేజింగ్‌లో వినూత్నత – ప్యాకేజింగ్‌లో వ్యర్థాన్ని తగ్గించడం**

**ఆహారా సరఫరా చైన్స్‌లో వినూత్నత – వ్యర్థాన్ని నివారించడం**

**ప్లాస్టిక్స్ వ్యర్థాల తగ్గింపు కోసం అవకాశాలను సృష్టించడం**

**సంక్లిష్టమైన ఇంధన లోహాలు మరియు ఇ-వేస్ట్‌ల పునర్వినియోగం(రీసైక్లింగ్)**

ఐ-ఏసీఈ హ్యాకథాన్ 16 అక్టోబర్ 2020న ఆరంభమైంది. మొదటి విడతలో భారత్ మరియు ఆస్ట్రేలియాల నుంచి 1000కి పైగా రిజిస్ట్రేషన్లు లభించాయి. ఫైనల్స్ 2021 ఫిబ్రవరి 9-11 తేదీల మధ్య జరిగాయి. ఇందులో భారత్ మరియు ఆస్ట్రేలియాల నుంచి 39 టీమ్‌లకు చెందిన 200 మందికి పైగా పాల్గొన్నారు. వారు అత్యంత తీవ్రమైన పోటీ ఉన్న తుది రౌండ్‌లో 5 మాస్టర్‌క్లాస్ సెషన్లు, 3 ప్రత్యేక మెంటారింగ్ సెషన్లు మరియు 3 ప్రజెంటేషన్/జ్యూరీ

పరిశీలన సెషన్లకు హాజరయ్యారు. 4 థీమ్‌లకు సంబంధించి ఒక్కో దానిలో భారత్ మరియు ఆస్ట్రేలియాల నుంచి 2 యూనివర్సిటీ టీమ్‌లు మరియు 2 స్టార్టప్/ఎంఎస్ఎంఈలను విజేతలుగా ప్రకటించారు.

ఈ విజేతలకు అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్ రెండింటి నుంచి కూడా వినూత్నత మరియు ఇంక్యుబేషన్ ఎకోసిస్టమ్స్ ద్వారా తోడ్పాటు లభిస్తుంది అలాగే వారి పరిష్కారాలను ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంలో ఆస్ట్రేలియా సీఎస్ఐఆర్ఓ చేయూతనందిస్తుంది.

**ఫిబ్రవరి 19, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.